క్లుప్తంగా

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో సత్తా చాటిన విజ్ఞాన్ విద్యార్థులు



బాల్కొండ: ఉమ్మడి బాల్కొండ మండల అంతర్ పాఠశాల ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ముప్కాల్ మండలం రెంజర్లలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో సత్తాచాటిన విద్యార్థులను శనివారం అభినందించారు. మార్చ్ ఫాస్ట్‌లో మూడో బహుమతి, వాలీబాల్‌లో అస్సాన్, మేఘన ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అండర్–14 విభాగంలో నందు, సుమేర్, చందు, రిత్విక్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సోహెల్, ప్రిన్సిపాల్ విద్యాకర్, పీఈటీ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయాచితం నటేశ్వరశర్మకు ఘన నివాళి



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో శనివారం యశస్వినీ సాహితీ సమితి ఆధ్వర్యంలో దాశరథి పురస్కార గ్రహీత మహాకవి డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఓం ప్రకాశ్, నాగుల రాజేందర్‌గౌడ్, బచ్చేవాల్ రెడ్డి ప్రకాశ్, బొచ్కర్ శ్రీనివాస్, చక్రవర్తి రాము, దండు కృష్ణ, ఘటడి ప్రేమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏచూరికి నివాళులు

నవీపేట: కమ్యూనిస్టు నేత సీతారాం ఏచూరికి మండల సీపీఎం నాయకులు నివాళులు అర్పించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శంకర్‌గౌడ్, నాయక్‌వాడీ శ్రీనివాస్, వేశాల గంగాధర్, దేవేందర్‌సింగ్, రాంసింగ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుకు సన్మానం



రుద్రూర్: రాష్ట్ర వ్యవసాయ సలహాదారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లో మండల నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరోజీ గంగారాం, విండో చైర్మన్ సంజీవరెడ్డి, నాయకులు పత్తి రాము, పత్తి లక్ష్మణ్, ఎస్ బాలరాజు, సంగయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు..



బోధన్: పట్టణ కేంద్రంలోని హెడ్‌పోస్టాఫీస్ ప్రాంతం వీరశైవ లింగాయత్ సమాజ్ సామాజిక వర్గానికి చెందిన ఎంబెల్లి గంగారాం ఇటీవల బోధన్ ఏఎంసీ నూతన పాలక వర్గంలో డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం స్వగృహం వద్ద డైరెక్టర్‌ను వీరశైవ లింగాయత్, జంగమ సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు ఏఎంసీ మాజీ చైర్మన్ వీఆర్ దేశాయ్, జిల్లా కోర్టు ఇన్‌చార్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి శ్యాంరావు, సమాజ్ ప్రతినిధులు గంగారాం పటేల్, యాదవరావు పటేల్, నర్సింగ్ అప్ప, ప్రభు అప్ప, పురాణే దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

లిల్లిపుట్‌లో హిందీ దివస్



పెర్కిట్: మామిడిపల్లిలోని లిల్లిపుట్ పాఠశాలలో శనివారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు, కార్యక్రమంలో ఉపాధ్యాయులు సృజన తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్పీ క్యాంప్‌లో..

ఎడపల్లి: హిందీ దివస్ సందర్భంగా మండలంలోని ఏఆర్పీ క్యాంప్‌లో ఉన్న జెడ్పీ పాఠశాలలోని హిందీ పండిత్ శివానందంను హెచ్‌ఎం రమేశ్ సన్మానించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు



సాలూరా: పూజలు చేస్తున్న సార్వజనిక్ గణేశ్ మండలి సభ్యులు, భక్తులు



వేల్పూర్‌లో పూజలు చేసిన రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి



రాకాసిపేట్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు

సాక్షి, నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో ప్రతిష్ఠించిన మండపాల్లో నిర్వాహకులు శనివారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. వేల్పూర్, కమ్మర్‌పల్లి మండలాల్లో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, బోధన్ పట్టణంలోని రాకాసీపేట్, శక్కర్‌నగర్ కాలనీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.



కోటగిరిలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



నందిపేటలో అన్నదానం చేస్తున్న మండలి సభ్యులు



కమ్మర్‌పల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

రైతు నిరసన కార్యక్రమానికి తరలి రావాలి

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించే రైతు నిరసన కార్యక్రమానికి రైతులు తరలి రావాలని మండల రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ. 2 లక్షల రుణమాఫీ, రూ. 7500 రైతు భరోసా, రూ. 500 వరి బోనస్ హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి పార్టీలకతీతంగా నిర్వహించే రైతు నిరసన కార్యక్రమానికి రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. గడ్డం నర్సారెడ్డి, సారా సురేష్, రేగుంట దేవేందర్, రఘు, నల్ల మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

షరతుల్లేని రుణమాఫీ చేయాలి

నందిపేట్: షరతుల్లేని రుణమాఫీతో పాటు రైతుభరోసా వెంటనే అమలు చేయాలని రైతు ఐక్యకార్యచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నందిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 16న అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. సమావేశంలో రైతు కమిటీ ప్రతినిదులు నూతుల శ్రీనివాస్, నక్కల భూమేశ్, దోతి భోజన్న, ఆరుట్ల రమేశ్, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



నందిపేట్: వినాయక ఉత్సవాలలో భాగంగా జరిగే నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లను శనివారం ఎంపీడీవో పరిశీలించారు. మండలంలోని ఉమ్మెడ గోదావరి నది బ్రిడ్జి వద్ద జరుగుతున్న విద్యుత్తు పనులు, క్రేన్ల ఏర్పాట్లు పనులను పరిశీలించారు. జిల్లా కేంద్రం నుంచి పెద్ద ఎత్తున గణపతి విగ్రహాలు నిమజ్జనోత్సవానికి తరలి వస్తున్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.

వసతి గృహాలను సందర్శించిన అధికారులు



కమ్మర్‌పల్లిలో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని కేజీబీవీని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాయాగౌడ్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులపై ఆరా తీశారు. బోధనేతర సిబ్బంది వివరాలు, వంట సామాగ్రి, సరుకుల వివరాలు, నిల్వల గురించి ప్రత్యేకాధికారి గంగామణిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టిక, ఇతర రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట నోడల్ అధికారి గంగాధర్, జీపీ కార్యదర్శి శాంతికుమార్ ఉన్నారు.

పచ్చలనడ్కుడలో..

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడలో ఉన్న కేజీబీవీని ప్రత్యేక అధికారి లింగం శనివారం సందర్శించారు. స్కూల్‌లోని వసతులను పరిశీలించారు. ప్రత్యేక అధికారి వినోద, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్‌లకు మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టల్, ఎస్సీ బాలుర హాస్టల్‌ను పరిశీలించారు. హాస్టల్‌లోని రిజిస్టర్, భోజనం, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట సానిటరీ ఎస్సై గజానంద్ ఉన్నారు.

కోనసముందర్‌లో..

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఎంపీడీవో రాజశ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. బోరు బావి అవసరం ఉందని వార్డెన్ ఎంపీడీవోకు విన్నవించారు.

రెంజల్‌లో..

రెంజల్: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతీ గృహన్ని శనివారం తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వంట గది, బాత్రూంలు, టాయిలెట్స్, పడగ గదులతో పాటు స్టోర్ రూంను పరిశీలించారు. వార్డెన్ శ్రీనివాస్, ఎమ్మార్ఐ రవి ఉన్నారు.

నందిపేటలో..

నందిపేట్: మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు తనిఖీ చేశారు. హాస్టల్ ఆవరణను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందునఅప్రత్తంగా ఉండాలని వార్డెన్‌కు సూచించారు.

మోర్తాడ్‌లో..



మోర్తాడ్‌లో వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్

మోర్తాడ్: ఏర్గట్ల, మోర్తాడ్ మండల కేంద్రాల్లోని ఎస్సీ విద్యార్థి వసతి గృహాలను తహసీల్దార్లు శ్రీలత, సత్యనారాయణలు శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.

నవీపేటలో..

నవీపేట: మండల కేందలోని ఎస్సీ, ఎస్టీ బాలుర వసతి గృహాలతో పాటు మండలంలోని మోకన్పల్లిలోని కేజీబీవీని ఎంపీడీవో నాగనాథ్, తహశీల్దార్ వెంకట రమణ శనివారం తనిఖీ చేశారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



ఆర్మూర్‌టౌన్: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలికల, ఎస్సీ, ఎస్టీ బాలుర హాస్టల్‌ను శనివారం స్వచ్ఛతాహి సేవాకార్యక్రమంలో భాగంగా వి ద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సానిటరీ ఎ స్సై గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణిమా శ్రీ, హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

నలందలో ఫుడ్ ఫెస్టివల్



పెర్కిట్: మామిడిపల్లిలోని నలంద ప్రీ స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటి వద్ద తాము తయారు చేసి తీసుకు వచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ నలంద ప్రసాద్, నలంద సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ



బోధన్‌టౌన్: లయన్స్ క్లబ్‌ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి ఆవరణలో పేద మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషల్ 3200 జిల్లా మాజీ గవర్నర్ వేమూరి లక్ష్మి, లయన్స్ కంటి ఆస్పత్రి వ్యవస్థాపకుడు బసవేశ్వర్‌రావు, ప్రతినిధులు కోడాలి కిశోర్‌కుమార్, యార్లగడ్డ శ్రీనివాస్‌రావు, కాట్రగడ్డ భారతి, రమేశ్, నాగేశ్వర్‌రావు, శ్యాంసుదంర్ పహాడే, రవి పాల్గొన్నారు.

రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు

మోర్తాడ్: మోర్తాడ్ సహకారం సంఘం పరిధిలోని రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని కార్యదర్శి కాశీరాం వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 140 మంది రైతులకు మూడు విడతల్లో రూ.69,95,360 మాఫీ జరిగిందని తెలిపారు. అర్హులైన రైతులకు కొత్త రుణాలను పంపిణీ చేశామన్నారు. రూ.2లక్షలకు మించి రుణం ఉన్నవారికి ప్రభుత్వ మార్గదర్శకాలు రాగానే మాఫీ సొమ్ము జమ అవుతుందని వెల్లడించారు.

ఉద్యమంలా సభ్యత్వ నమోదు చేపట్టాలి



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

వర్ని(చందూర్)/ ఆర్మూర్‌టౌన్: పార్టీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టాలని పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. చందురు మండల కేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మక్కన్న, విఠల్, అనిల్, అర్క ల సాయి రెడ్డి, రాజిరెడ్డి, సాహిత్ రెడ్డి, యోగేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని రాజారాంనగర్ కాలనీలోని 26వ వార్డులో 83, 84వ బూత్‌లలో బీజేపీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెస్సు అనిల్, పాల్కం వేణు, పులి యుగంధర్, రుద్ర రవి, కుమార్, సుంకరి రమణ, భరత్, సురేష్ పాల్గొన్నారు.

బోధన్‌లో భారీ బందోబస్తు



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

బోధన్‌టౌన్: బోధన్‌లో రెండు రోజుల పాటు కొనసాగే వినాయక నిమజ్జన శోభాయాత్రకు పోలీసులు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. శనివారం బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బందితో పాటు స్పెషల్ పార్టీ బలగాలు బోధన్‌కు చేరుకున్నాయి. బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బందికి ఏసీపీ శ్రీనివాస్ తన కార్యాలయంలో పలు సూచనలు చేశారు. ఆదివారం శక్కర్‌నగర్, రాకాసీపేట్ కాలనీల్లో నిమజ్జనం ఉందని, సోమవారం మిలాద్ ఉన్ నబీ పండుగ ఉందని, మంగళవారం బోధన్‌లో నిమజ్జనం ఉందని, శోభాయాత్ర సాగే రూట్‌లను ఇప్పటికే పరిశీలించి, సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు బందోబస్తుతో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఏసీపీ పేర్కొన్నారు.

సంతకాల సేకరణ

బోధన్‌రూరల్: మండలంలోని ఊట్‌పల్లిలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కార్మిక సంక్షేమ బోర్డు పథకాల అమలు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కొనసాగాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు మల్లేశ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇర్షద్, జయరాజు, ఇస్మాయిల్, రాజు కార్మికులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెర్కిట్(ఆర్మూర్): నిజామాబాద్ డైట్ కళాశాలలో 1987 – 88 విద్యా సంవత్సరంలో టీటీసీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆర్మూర్‌లోని విజయలక్ష్మి గార్డెన్స్‌లో శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దశాబ్దాల తరువాత కలుసుకున్న స్నేహితులు ఒకరియోగక్షేమాలు మరొకరు తెలుసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు పుష్కర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, ఇందిర, అశోక్, వినయ్‌కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపల్ కరణ్ మోహన్‌రెడ్డి, ఆసిఫాబాద్ డీఈవో అశోక్, నాగలక్ష్మి, మల్లారెడ్డి, చంద్రప్రకాష్‌రెడ్డి, బీఆర్ జగదీశ్వర్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

■ నేడు బోధన్‌లో శ్రీలక్ష్మీగణపతి యాగం

బోధన్: వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని బ్రాహ్మణ సేవ సమాజ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని బ్రాహ్మణ వాడలో ఉన్న సమాజ్ స్థలంలో శ్రీలక్ష్మీగణపతి యాగం నిర్వహించనున్నట్లు సమాజ్ బోధన్ శాఖ అధ్యక్షుడు ప్రవీణ్ మహరాజ్, ప్రతినిధులు శనివారం పేర్కొన్నారు. యాగం అనంతరం అన్నదానం ఉంటుందన్నారు. సమాజ్ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

■ 17న వినాయక నిమజ్జనం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ఈనెల 17న చేపట్టే వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా జరు పుకోవాలని మండపాల నిర్వాహకులకు, కుల సంఘాల సభ్యులకు ప్రజాప్రతినిధులకు సర్వ సమాజ్ ప్రజా ఐక్యసమతి నవనాథపురం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడు తూ.. గణపతి నిమజ్జనం మధ్యాహ్నం ప్రారంభించి తెల్లవారు జామున సూర్యదోయం లోపు పూర్తిచేయాలని కోరారు. ప్రధానకార్యదర్శి దినేశ్, సభ్యులు పాల్గొన్నారు.

విజయ స్ఫూర్తిలో పాల్గొనాలి

పెర్కిట్: ఆర్మూర్ మండల ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు భరత్‌చంద్ర మల్లయ్య తెలిపారు. పెర్కిట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యం, పరీక్షలకు సమాయత్తం చేసేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో విద్యా ప్రవీణ్, భాషిత సుందర్, నలంద ప్రసాద్, కాంతి గంగా రెడ్డి, మల్లేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
స్క్రీన్-2 –	ఎఆర్ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
స్క్రీన్-3 –	మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4 –	సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపిషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
స్క్రీన్-2	గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
స్క్రీన్-3	గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3	ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ -4.00,7.05,10.10
స్క్రీన్ -4	స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40
లలితామహల్	సరిపోదా శనివారం(తెలుగు)
దేవి	ది గోట్(తెలుగు)
నటరాజ్	గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్	చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో పలు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వేల్పూర్: మండలంలోని పడగల్‌లో పోతూరి జ్యోతికి మంజూరైన రూ. 60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు శనివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తలారి జాన్, నాయకులు రాజముత్యం, చిన్నరాజారెడ్డి, నల్లరాజు, గడ్డం రంజిత్, దేవయ్య, దొరబాబు, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్క్ బెంచీల వితరణ

పెర్కిట్: ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బాల్కొండ మండలం చిట్టాపూర్‌కు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి శనివారం 15 డ్యుయల్ డెస్క్ బెంచీలను వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు లింబా గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజేశ్, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, మాజీ ఎంపీటీసీ యాల్ల రాజ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ గంగాధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

ఆర్మూర్: మాక్లూర్ మండలంలోని కల్లెడలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో యువసేన, బాపూజీ, టార్గెట్ యూత్ సభ్యులు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామోజీ నాగరాజు, యువసేన యూత్, బాపూజీ, టార్గెట్ యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలింతలకు అవగాహన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రాజారాంనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్‌మాసంలో భాగంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై ఏసీడీపీవో జ్యోతి అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్తలు కమల, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు రజనీ, అరుణ, నాగరాజేశ్వరి, సవిత తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

ఆర్మూర్: మాక్లూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొందరి తమ ఫోన్లు పోవడంతో పీఎస్‌లో ఫిర్యాదుచేశారు. దీంతో పోలీసులు సీఆర్ పోర్టల్ ద్వారా వారి ఫోన్లను గుర్తించి అందజేశారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్‌కు, భూకంపల్లి చెందిన సుమలత, అమృద్ తండాకు చెందిన బాలాజీ, బోర్గం గ్రామానికిచెందిన మోహన్‌లకు పోలీసులు పోగొట్టుకున్న ఫోన్లను అప్పగించారు. పోలీసు సిబ్బంది ఉన్నారు.

ప్రమాదంలో ఒకరికి గాయాలు

నవీపేట: మండలంలోని నిజాంపూర్ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని రువీ గ్రామానికి చెందిన రాథోడ్ తుకారాం మండలంలోని నాళేశ్వర్ గ్రామానికి చెందిన తన స్నేహితుని దగ్గరకు వచ్చాడని పేర్కొన్నారు. తిరిగి బైక్‌పై వెళ్తుండగా నిజాంపూర్ సమీపంలో వాహనం అదుపుతప్పి కిందపడగా గాయాలయ్యాయి. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.